బైబిలు పరమైన శిష్యరికము

పాఠము 3

# బాప్తీస్మము

5 మరియు 6 పుటలను త్రిప్పి పంపుము.

"ఇప్పుడు నేను రక్షణపొంది ఉన్నాను, నే నెక్కడ నుండి ప్రారంభించాలి ?"

వాస్తవముగా వాడుకలో ఉన్న ప్రతి మత శాఖ ఏదో ఒక రకమైన బాప్తీస్మాన్ని వాళ్ళ సిద్ధాంతాల్లో ఒక భాగంగా బోధిస్తుంది. మరియు వారి బోధనల్లోని భిన్నత్వాలు చాలా విశాలంగా ఉంటాయి. ఈ విషయం గురించిన తేటమైన ఖచ్చితమైనట్టియు మరియు తేటమైనట్టియు బైబిలు బోధనకు ఏమని చెబుతుందో ఒక స్పష్టమైన భావనకు ఈ పాఠం ఉద్దేశించబడినది. దీనిని బట్టి ఒక వ్యక్తి బాప్తీస్మం కొరకైన దేవుని ఉద్దేశ్యము ఖచ్చితంగా సంపూర్ణంగా ఏమిటో అర్థం చేసుకొనగలడు.

1. ఎందుకు దేవుడు బాప్తీస్మము తీసుకోమని మనలను ఆదేశించాడు ?

ఎ) దేవుని కొరకు పరిచర్యలో లోబడాలంటే బాప్తీస్మము మొట్టమొదటి క్రియ. నిత్య జీవమును పొందుకున్న వారెవరైనా బాప్తీస్మము తీసుకొనవచ్చును. దీని కొరకై ప్రత్యేక తలాంతులు గాని శ్రమ కాని అవసరము లేదు.

బి) యేసుప్రభువు కూడా తన్ను తాను బాప్తీస్మము కొరకు సమర్పించుకొని అతడు తన పరిచర్య ప్రారంభించక మునుపు మనకు మాదిరిగా ఈ క్రియ చేసి యున్నాడు.
మత్తయి 3 : 13-17 మార్కు 1 : 9-11 లూకా 3 : 21-22.

సి) మత్తయి 3 : 13-15లో దేవుని ప్రణాళిక ప్రకారము యేసు ప్రభువు కూడా బాప్తీస్మము తీసుకొని లోబడినాడని స్పష్టముగా చెప్తుంది. 15వ వచనములో, ప్రస్తుతానికి ఇది ((శ్రమ) కానిమ్ము అని యేసుప్రభువు చెప్తాడు. దీనిని బట్టి ప్రతి విధమైన నీతి నెరవేర్చ బడుతుంది. లోబడుట లేక సమర్పించుకొనుట అనే ఈ అంశము బాప్తీస్మము విషయములో ఎంతో ముఖ్యమైనదని మనము గుర్తెరగాలి.

డి) బైబిలులోని కొంత మంది రక్షణతరువాతే బాప్తీస్మము తీసుకున్నవారు.

1. ఇతియోఫియాకు చెందిన నపుంసకుడు. అపో. కార్య. 8 : 36-39.
2. అపోస్తలుడైన పౌలు. అపో. కార్య. 9 : 18.
3. ఫిలిప్పీకి చెందిన జైలు అధికారి మరియు అతని కుటుంబమంతయు. అపో. కార్య. 16:25-31.

2. బాప్తీస్మము యొక్క ముఖ్యోద్దేశ్య మేమిటి ?

ఎ) బైబిలు గ్రంథములో చాలా రకాల బాప్తీస్మముల గురించి చెప్పబడినది. ప్రతి విషయములో భౌతిక సంబంధమైన బాప్తీస్మము ఆత్మీయ సత్యము యొక్క ప్రతి రూపము. గమనించవలసిన ముఖ్యమైన విషయమేమిటంటే బాప్తీస్మము ద్వారా దేవుని యొక్క ప్రతిరూపాన్ని లేక దృశ్యాన్ని మనము చూపించుటే (వ్యక్తపరచుటే).

బి) రోమా 6 : 1-7 వరకు (ముఖ్యముగా 3, 4 వచనములు) రెండు ముఖ్యమైన బాప్తీస్మము యొక్క ఉద్దేశ్యములను చూపించును.

1. అది క్రీస్తు యొక్క మరణము, సమాధి చేయబడుట మరియు పునరుత్థానములను చూపించును.
2. అది మరణము, భూస్థాపన మరియు పునరుత్థానము ద్వారా నూతన విశ్వాసులకు దేవునితో పాటు మరణము ద్వారా కలిగిన గుర్తింపు ఇది ఒక గొప్ప బహిరంగ సాక్ష్యము, మరణము, సమాధి మరియు పునరుత్థానము. అతను ఏ విధముగా రక్షణపొందాడో ప్రభువైన యేసుక్రీస్తుతో పాటుగా అతనికి గుర్తింపు నిస్తుంది.

ఎ) బాప్తీస్మమను క్రియ ద్వారా నూతన విశ్వాసి తాను పరిచర్య నిమిత్తము, చనిపోతున్న (తప్పిపోతున్న) ప్రపంచమునకు సత్య సువార్త ప్రకటించటానికి, వ్యాపింప చేయటానికి తాను సిద్ధముగా ఉన్నానని చూపించుకొంటున్నాడు.

బి) బాప్తీస్మము చర్య ద్వారా నూతన విశ్వాసి దేవుడైన యేసుక్రీస్తుతో పాటుగా నీతిమత్వమును నెరవేర్చటానికి పూనుకొంటున్నాడు.

III. ఎవరు బాప్తీస్మము తీసుకోవాలి ?

ఎ) స్పష్టమైన ఉదాహరణగా లేక సాదృశ్యముగా బైబిలు గ్రంథములో ఇతియోపియా నపుంసకుడు తీసుకొన్న బాప్తీస్మాన్ని మనము వ్యక్తిగతముగా తీసుకొనవచ్చును. అపో. కార్య. 8 : 26-29. 36వ వచనములో నపుంసకుడు ఈవిధముగా అడుగుతాడు "నాకు బాప్తీస్మము ఇవ్వటానికి మీరు ఎందుకు వెనుకాడుచూ వున్నారు"? అప్పుడు ఫిలిప్పు బాప్తీస్మము యొక్క పరిస్థితిని 37వ వచనములో వివరముగా జవాబు ఇస్తాడు. "నీవు నీ పూర్ణ హృదయముతోను, నీ పూర్ణ మనస్సుతోను యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్మినట్లయిన నీవు బాప్తీస్మము తీసుకొన వచ్చును. అప్పుడు నపుంసకుని జవాబు అక్కడ పరిస్థితిని పూర్తిచేసినది." "నేను యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్ముచున్నాను".

బి) రక్షణకు కావలసని అవసరతలన్ని బాప్తీస్మమునకు కూడా కావలెను. రోమా 10 : 9-10లో వివరముగా చెప్పబడెను.

1. మొదట పాపమును బట్టి పశ్చాత్తాప పడుట.
2. నీ పూర్ణ హృదయముతో యేసుక్రీస్తే మన ప్రభువని, రక్షకుడని హృదయములో నమ్ముట.
3. అతను మన ప్రభువును మరియు రక్షకుడని మన నోటితో ఒప్పుకొనుట.

సి) బైబిలు గ్రంథమంతటిలో బాప్తీస్మము విశ్వాసులకు తప్ప మరెవ్వరికిని ఇచ్చినట్లు సమాచారము లేదు. బైబిలు గ్రంథములో ప్రతి బాప్తీస్మము క్రియ రక్షణతరువాతనే ఇయ్యబడెను.

డి) రక్షణతరువాతనే బాప్తీస్మము ఇచ్చినట్లుగా బైబిలు లోని కొన్ని సాదృశ్యాలు :

1. అపో. కార్య. 8 : 12
2. అపో. కార్య. 18 : 8

IV. ఏ విధానములో బాప్తిస్మము పొందాలి ?

ఎ) మరియు అపో. కార్య. 8 : 36–39 నందు తేటయైన ఉదాహరణకనపడుచున్నది. 38,39వ వచనములందు ఫిలిప్పు మరియు ఐతియోపీయుడైన నపుంసకుడు ఇద్దరు నీళ్ళలోనికి దిగిరి మరియు నీళ్ళలో నుండి బయటకు వెడలి వచ్చిరి.

బి) మత్తయి 3 : 16నందు యేసు క్రీస్తు కూడా అట్టి విధానమునే అనుసరించినట్లుగా చూడగలము.

సి) వెనుక చూపబడినట్లుగా బాప్తిస్మము మరణ, భూస్థాపన మరియు పునరుత్థానములకు సాదృశ్యమని గ్రహించగలము. భూస్థాపన చేయుట అనగా భూమియందు సంపూర్ణముగా భూగర్భమున పాతిపెట్టుటయే. బైబిలు ప్రకారమైన బాప్తిస్మము పూర్తిగా నీటియందు ముంచుట. బైబిలు నందు ఎచ్చటను చిలకరింపు బాప్తిస్మము పొందిన వారు లేరు. మట్టి (దుమ్ము) వారి మీద చిలకరించుట ద్వారా ఎవరిని పాతిపెట్టలేము. క్యాథలిక్ సంఘము ప్రారంభించిన ఇట్టి నియమము ఒక ఆచారము మాత్రమే.

V. బాప్తీస్మము పొందుట ఎంత ప్రాముఖ్యము ?

ఎ) రక్షణకు అది అవసరము లేదు. ఎఫెసీ 2 : 8–9 ప్రకారము ఒక మనుష్యుడు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడి యున్నాడని తేటగా తెలియజేయుచున్నది. అది క్రియల వలన కలిగనది కాదు.

బి) విధేయతకు మరియు ఆత్మీయ ఎదుగుదలకు అది అవసరము. మత్తయి 28 : 19–20 ("ఉన్నతమైన భాధ్యత") దాని ప్రాముఖ్యతను నిరూపించు చున్నది. మనకప్పగింపబడిన గొప్ప బాధ్యతయందు బాప్తిస్మము గుప్తమైయున్నది.

సి) యేసుప్రభువును వెంబడించుమని బోధించుటకు ముందుగా ఎవరైనను మొదటి చర్యయైన విధేయతకు లోబడియుండుటకు ఇష్టపడి యుండవలెను. ఎవరైనను ప్రథమముగా ప్రభువునకు విధేయుడై యుండుటకు తిరస్కరించినట్లయిన వాడు తన ఆత్మీయ ఎదుగుదలను ఆటంకపరచుకొనుచున్నాడని అర్థము. మత్తయి 3:13–15.

VI. ప్రాథమిక ప్రశ్నలు

ఎ) నేను ఎచ్చట బాప్తీస్మము పొందవలెను ?

బాప్తీస్మము యేసుక్రీస్తునందు నీ విశ్వాసపు బహిరంగ సాక్ష్యము గాన, దానిని సంఘము ఎదుట లేక ఏదేని నీటి చెరువులో లేక చిన్న చిన్న నీటి ప్రవాహములందు బహిరంగముగా జరుగవలసియున్నది.

బి) బాప్తిస్మమును నేనెప్పుడు తీసుకొనాలి ?

రక్షణపొందిన తరువాత అనుకూలమైనంత తొందరలో.

VII. <u>సారాంశము :</u>

లేఖన ప్రకారమైన బాప్తిస్మము జరిపించుటకు :

ఎ) ఒక లేఖన అంశము : యేసుక్రీస్తునందు తిరిగి జన్మించిన విశ్వాసి.

బి) ఒక లేఖన విధానము : ముంచుట ద్వారా పొందే బాప్తీస్మము.

సి) లేఖన పద్ధతి : రక్షణపొందుటకు కాదు గాని, ఒకడు రక్షింపబడినాడనియు దేవుని పరిచర్య చేయుటకు సిద్ధముగా నున్నాడని సాక్ష్యమిచ్చుటకు.

డి) లేఖన అధికారము : దేవుని వాక్యమునకు విధేయత కలిగియుండునట్లుగా యుండుట.

నోట్సు :

పేరు : ..........................................................................................................

**బాప్తీస్మము**

పాఠము 3

5,6 మరియు 7 పుటలను మాత్రమే త్రిప్పి పంపుము.

1. దేవుడు ఎందుకు క్రైస్తవుని బాప్తీస్మము తీసుకొమ్మని ఆదేశించాడో ముఖ్యమైన కారణమును తెలుపండి.

2. మత్తయి 3 : 13–15లో యేసు తన .......................................... మరియు ..............................ను నిరూపించుకోవటానికి లేక దేవుని ప్రణాళికను ప్రత్యక్ష పరచుకోవటాన్ని బట్టి. యేసు తన .................................... మరియు ....................................... ను ప్రారంభించక ముందే దీనిని నెరవేర్చెను.

3. క్రొత్త నిబంధన గ్రంథములో రక్షణతరువాత బాప్తీస్మము తీసుకొనిన ముగ్గురు మనుష్యుల పేర్లు వ్రాయండి.
ఎ)
బి)
సి)

4. రోమా 6 : 3–4లో కనుగొనబడినట్లుగా బాప్తీస్మము యొక్క ఉద్దేశ్యమేమిటి ?
ఎ)
బి)

5. అపో. కార్య. 8 : 36–37లో ఇతియోపియా నపుంసకుడు రెండు అవసరతలను అతడు బాప్తీస్మము తీసుకొనక ముందే నెరవేర్చెను. ఆ రెండు అవసరతలు ఏమిటి ?
ఎ)
బి)

6. ఇతియోపియా నపుంసకుడు మరియు యేసు చిలకరింపు బాప్తీస్మము పొందలేదని మనకెట్లు తెలియునో లేఖనముల ద్వారా చూపండి.
ఎ)
బి)

7. నీటిలో పూర్తిగా ముంచుట వలన కలుగు బాప్తీస్మము దేనికి ప్రతిరూపముగా లేక సాదృశ్యముగా ఉన్నది?

8. క్రైస్తవుడు .................................. మరియు .................................. తో కూడా బాప్తీస్మము
తప్పనిసరై వున్నది. యేసుక్రీస్తును వెంబడించుటకు మనము
..............................................
మరియు మనము బాప్తీస్మమునకు సమర్పించుకొనుటకు మనము ఇష్టపూర్వకముగా ఒప్పుకొనవలెను.

9. రక్షణకు బాప్తీస్మము తప్పనిసరా ? నీ జవాబును నిరూపించుటకు ఒక లేఖన రిఫరెన్సును ఇవ్వండి.

10. ఈ పాఠము యొక్క ముఖ్యోద్దేశ్యమేమిటో క్లుప్తముగా వివరించండి.

11. లేఖానుసారంగా బాప్తీస్మము నెరవేర్చబడాలంటే, జరగాలంటే అవసరమైన నాలుగు విషయాలు ఏవి ?
ఎ) ఒక లేఖన సంబంధమైన ....................................
బి) ఒక లేఖన సంబంధమైన ....................................
సి) ఒక లేఖన సంబంధమైన ....................................
డి) ఒక లేఖన సంబంధమైన ....................................

కీలకమైన అంశాలు లేక బైబిలు లోని లేఖనాలులో నీవు బాగా పరిచయము కలిగియుండుట మంచిది.

మత్తయి 3 : 13-15 అపో. కార్య. 8 : 36-39 రోమా 6 : 1-7 (మీరు ఈ లేఖనములను పేజీ వెనుక భాగమున వ్రాయండి)

తప్పొప్పులను వ్రాయుము

1. రక్షింపబడాలంటే మానవుడు బాప్తిస్మము పొందాలి. (    )
2. బాప్తిస్మము పొందే రీతి, పద్ధతి దేవునికి ముఖ్యము కాదు. ఒక విధానము, ఇంకొక విధానములాగా మంచిదే. (    )
3. చంటి బిడ్డలు లేక పిల్లలు దేవుని కుటుంబములో లేక సంఘములో బాప్తీస్మము పొందాలి. (    )
4. దేవుడు ఒక విశ్వాసిని సంఘములో కేవలము సభ్యత్వ నమోదు కొరకై మాత్రమే బాప్తీస్మము తీసుకొమ్మని ఆజ్ఞాపించు చున్నాడు. (    )

(ఈపాఠములో లేక ఇతర పాఠములలో ఏదైనా విషయములను గూర్చిన నీ యొక్క ప్రశ్నలు లేక ఉద్దేశ్యాలు లేక వ్యాఖ్యానాలు లేక సంశయాలు (సందేహాలు) ఏవైనా ఉంటే మాకు వ్రాయండి).